రచన : శ్రీ గిడుగు రాజేశ్వరరావు
సంగీతం : డా|| కె రామాచారి

# ప్రేమ తత్వం

గాలి తరగల తేలివచ్చిన ఈలపాటిది ఎవరిదో?

ఈలకాదది వేణురవమున వలపు తెలిపిన పిలుపది

మల్లెపొదలో మాయమైనది నీలినీడది ఏమిటో?

నీడకాదది నెమలి పింఛము కురుల తురిమిన శిరమది...

మనసు సర్వము మరచి బేలగ పరుగుతీసిన దెచటకో

పరుగుకాదది... ప్రణయజలధిని కరగు తియ్యని తలపది...

తెలియలేనిది ప్రేమతత్వము తెలిసినట్లనిపించినా

మరువలేనిది రాగబంధము మరచిపోవగ నెంచినా...